# కదంతొక్కిన కార్మిక సంఘాలు

## కొత్త కార్మిక చట్టాలువెనక్కి తీసుకోవాలని డిమాండ్

## బాన్సువాడ లో భారీ ర్యాలీ




గురువారం । 10 । జూలై । 2025 పేజీలు 6




# దేశవ్యాప్త సమ్మె .. సక్సెస్

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 08.**

బుధవారం సిఐటియు పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మె చేయడం జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్ మాట్లాడుతూ ఈరోజు బాన్సువాడ ఆర్ఎంబి గెస్ట్ హౌస్ నుండి అంగన్వాడి టీచర్లు ఆయాలు మున్సిపల్ వర్కర్లు ఆటో డ్రైవర్లు గ్రామపంచాయతీ వర్కర్లు కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందించడం జరిగింది బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత జీవితాంతం పరిపాలిస్తామని భ్రమలో బతికిస్తున్నారు కానీ ఇది అసాధ్యం ఎంతోమంది వీరులు వాళ్ల ప్రాణాలు త్యాగం చేసి కార్మికుల 29 చట్టాలు సాధించుకున్నారు కానీ బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను కాళ్ల రాస్తూ నాలుగు కోట్లుగా విభజించింది ఆ కోడ్లల్లో కార్మిక వర్గాన్ని పూర్తిగా నష్ట పోతారు బిజెపి ప్రభుత్వం ఆలోచన పెట్టుబడులు దారుల కోసం పెట్టుబడిదారులకు కార్మికులతో ఎనిమిది గంటల పని విధానాన్ని తీసేసి 14 గంటలు పని చేపించాలని ఆలోచనలో ఈ కోడ్లు తెచ్చింది ఇప్పటికైనా తనను మారుస్తూ కార్మికులకు న్యాయం చేయాలి అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు మేరకు కనీస వేతనాలు 26000 రూపాయలు ఇవ్వాలి పీఎఫ్ ఈఎస్ఐ కల్పించాలి ఉద్యోగ భద్రత స్థానిక సమస్యలు పరిష్కరించాలి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత ఆటో కార్మికులకు 12 వేల రూపాయలు ఇస్తామని ఎన్నో బహిరంగ సభలలో హామీ ఇవ్వడం జరిగింది ఆ హామీ కూడా అమలు చేయలేదు ఇప్పటికైనా ఆటో కార్మికులు అందరికీ ఆదుకోవాలని కోరుతున్నాము కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత లో పనిచేస్తున్న కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఏమి ఇవ్వకున్నా కచ్చితంగా మా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు మేము అండగా ఉంటామని మీ హామీలన్నీ అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో బహిరంగ సభలలో హామీల వర్షాలు కురిపించడం జరిగింది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కు ఇచ్చిన హామీలు అమలు చేయాలని చెయ్యకపోతే ఇంతకన్నా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మహాదేవి ఆశా వర్కర్ విజయ మున్సిపల్ వర్కర్ అధ్యక్షుడు బుజ్జి సాయిలు లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు చాంద్ ఆసిఫ్ ఖాన్ అంగన్వాడి ఆయాలు గ్రామ పంచాయతీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# సాగు బడి

## గురుకుల పాఠశాల ఖాళీ స్థలంలో పంటలు

### యేటేటా.. కొత్త రకం

### ఈ ఏడాది వరి ..

### పాలిహౌస్ నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ

### ఆర్గానిక్ యేటేటా.. కొత్త రకం

**బోధన్ జూలై 09. (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల శివారులో గల బోధన్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో బాలికలు పాఠశాలకు చెందిన ఖాళీ స్థలంలో బుధవారం వరి నాట్లు వేశారు. పదవ తరగతి, ఇంటర్ రెండవ సంవత్సరం బాలికలు రెండు జట్లుగా ఏర్పడి ఈ కార్యక్రమం చేపట్టారు. దుక్కి దున్ని నీరు పారించారు. గురుకుల పాఠశాలలోని బాలికలు ఏటా కొత్త రకం పంటలు వేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇప్పటికే పాఠశాల సందర్శనకు వచ్చిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాఠశాల ప్రగతిని చూసి స్వయంగా గ్రీన్ పాలిహౌస్ నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఆర్గానిక్ కూరగాయలు కూడా పండించాలని సూచించారు. గురుకుల పాఠశాలలో కూరగాయలే కాకుండా కొత్తగా వరి పంటను వేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగ శంకర్, ఇంచార్జ్ వ్యవసాయ ఉపాధ్యాయుడు రాజు దగ్గరుండి పనులను పర్యవేక్షించారు.





# ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి జులై 09:** బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి బుధవారం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, భూభారతి అమలు తీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను నిశితంగా పరిశీలిస్తూ, త్వరితగతిన వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. పేద కుటుంబాలకు సొంత ఇంటిని కల్పించేందుకు గాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పథకం అమలులో నిర్లక్ష్యానికి తావు లేకుండా వ్యవహరించాలన్నారు. లబ్దిదారులు అందరు ఇంటి నిర్మాణం చేపట్టేలా తోడ్పాటును అందిస్తూ ప్రోత్సహించాలని సూచించారు. ఆర్థిక స్థోమత లేని వారికి ఐకేపీ, మెప్మా ద్వారా రుణాలు ఇప్పిస్తూ, ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చొరవ చూపాలన్నారు. ఇసుక రవాణాలో అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. అదేవిధంగా అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, కొత్తగా పేర్ల నమోదు, తొలగింపు కోసం వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ మంజూరు చేయాలని సూచించారు. మీసేవ కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే అధికముగా వసూలు చేయకుండా చూడాలన్నారు. ఎవరైనా నిర్ణీత రుసుముకంటే ఎక్కువ డబ్బులు డిమాండ్ చేస్తే, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమీక్షలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పట్టణంలో కార్మికుల భారీ ర్యాలీ




**బాల్కొండ ఆర్ సి జూలై 9 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో ఈరోజు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా భీమ్గల్ పట్టణంలో ఆయా రంగాల కార్మికులు స్థానిక ఎండిఓ కార్యాలయం నుండి ప్రధాన రహదారి వెంట అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి లేబర్ కోడ్లను రద్దు చేయాలని, పని గంటల పెంపును ఉపసంహరించుకోవాలని, మీ సవేతనం 26,000 ఇవ్వాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అంతకుముందు ఎండిఓ కార్యాలయం వద్ద జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లాభాలను చేకూర్చే పనిలో భాగంగా కార్మిక చట్టాలను సవరించి పోరాడి సాధించుకున్నటువంటి కుదించి హక్కులను కుదించి నాలుగు కోట్లుగా మార్చిందని దీనివల్ల కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకునే అవకాశం లేకుండా చట్టాల్లో సవరణలు తేవటం సంక్షేమ పథకాల అమలులో కోతలు విధించడం, పని గంటల పెంపును నిర్ణయించటం పూర్తిగా కార్మిక వ్యతిరేక చర్య అని దీని మూలంగా పెట్టుబడిదారులు మరింత ఆస్తులు సంపాదించుకోవటానికి అవకాశం కల్పించారని ఆయన విమర్శించారు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పడుతూ ఎనిమిది గంటల పనిని 10 గంటలకు పెంచుతూ 282 జిఓ ని తీసుకురావటం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని అర్థం చేస్తుందని ఆయన అన్నారు ఈ విధానాలకు వ్యతిరేకంగా సంఘటితంగా ఐక్య పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు పియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వాల కార్మికుల శ్రమను దోచి కార్మికుల శ్రమను దోచి పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతున్నారని నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను 26 వేలకు పెంచాలని లేబర్ కోడ్లను రద్దు చేయాలని లేనియెడల పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఐఎఫ్టియు నాయకులు అల్తాఫ్ మాట్లాడుతూ సంఘటిత పోరాటాల ద్వారానే కార్మికుల హక్కులు సాధించబడతాయని తెలిపారు అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే దేవగంగు మాట్లాడుతూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా జిల్లాలో కార్మిక వర్గం పోరాటాల్లోకి రావడం జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వాలు తన విధానాలను మార్చుకొని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శంషొద్దీన్ అంగన్వాడి యూనియన్ నాయకులు జ్యోతి, యమునా, ప్రమీల, చంద్రకళ, భాగ్యలక్ష్మి మున్సిపల్ యూనియన్ నాయకులు, మహేందర్, పోషన్న , గంగవ్వ, బీడీ యూనియన్ నాయకులు అశోక్, లక్ష్మణ్, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భావితరాల కోసం చెట్లు నాటాలి

### ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి జూలై 9** చెట్లు పెంచడంతో పాటు వాటి సంరక్షణ కూడా చూడాలని రూరల్ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అన్నారు. ఇందల్వాయి మండలం %ప్తతీఅఝిఅజూఝిశ్రీశ్రీఎ% గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో అనంతరం ప్రజలతో ఆయన మాట్లాడుతూ చెట్లను నాటడం మానవుని హక్కు ప్రతి ఒక్కరు ఒకే చెట్టు నాటడం వల్ల దేశాన్ని ఆక్సిజన్ ద్వారా మనల మనము కాపాడుకోవచ్చు అని ఆయన అన్నారు ఈ ప్రాంతంలో కోతుల బెడతతో చాలామంది అతలాకుతలం అవుతున్నారు వాటికి సరైన ఆహారం దొరకక ఇబ్బందులు పడుతూ ఇండ్లలోకి వస్తున్నాయని ఆయన అన్నారు అడవిలో పళ్ళ మొక్కలు పెంపకంతో కోతుల పెడతా తగ్గుతుందని కాబట్టి అడవి శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు అడవి పరిరక్షణ అందరి బాధ్యత అని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీ చైర్మన్ ముప్పగంగారెడ్డి జిల్లా అడవిశాఖ అధికారి భోగ నికిత ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ సుధాకర్ రావు ఆర్డీవో రవి ప్రసాద్ పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్ పిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పులసాని శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సన్రైజర్స్ రెడ్డి మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్ చిన్న బాలరాజు గంగాధర్ మాజీ ఐడి సీఎం ఎస్ చైర్మన్ సాయి రెడ్డి ఎల్ఐసి గంగాధర్ జంగిల్ లక్ష్మి సిహెచ్ గోవర్ధన్ గాండ్ల బైరయ్య మండలం కార్యకర్తలు పాల్గొన్నారు



## కేజ్ వీల్స్ ట్రాక్టర్లతో పాడవుతున్న రోడ్లు

**బాల్కొండ ఆర్ సి జూలై 9 ప్రజాజ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో పిప్రి గ్రామంలో తీర్మానం ప్రభుత్వం కోట్లు వెచ్చించి నిర్మాణం చేస్తున్న రోడ్ల పై కేజ్ వీల్స్ అమర్చిన ట్రాక్టర్లు నడపవద్దని పిప్రి వీడీసీ తీర్మానం చేసింది. ప్రభుత్వం ప్రజల సౌకర్యం కొరకు డబ్బులు వెచ్చించి నిర్మాణం చేస్తున్న రోడ్ల పై కేజ్ వీల్స్ అమర్చిన ట్రాక్టర్లు తిప్పుతున్నారు. ట్రాక్టర్లు తిప్పడం ద్వారా దీర్ఘకాలం మన్నికగా ఉండాల్సిన రోడ్లు అనతి కాలంలోనే చెడి పోతున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని భీంగల్ మండలం పిప్రి గ్రామానికి చెందిన వీడీసీ అధ్యక్షులు గుర్జికింది రంజిత్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కేజ్ వీల్స్ అమర్చిన ట్రాక్టర్లు తిప్పవద్దని తీర్మానం చేశారు. ఎవరైనా కమిటీ తీర్మానం కు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఏది ఏమైనా వీడీసీ తీర్మానం పిప్రి తండా నుండి శుక్రవారం దేవి ఆలయం మీదుగా రామన్న లొద్ది వరకు నూతనంగా నిర్మించిన రోడ్డును రక్షించేందుకు ఉపయోగం అవుతుందని అంటున్నారు.



## సన్మానం

**బాల్కొండ ఆర్ సి జూలై 9 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీమగల్ మండలంలో అశ్విని రెడ్డి హాస్పిటల్ లో ఉచిత ఓపి ల్యాబ్ లలో డిస్కౌంట్ ఇస్తున్న పథకాన్ని తీసుకొచ్చిన అశ్విని రెడ్డి ఆసుపత్రి యాజమాన్యం వారిని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది... జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా ఈ పథకం ప్రైవేటు ఉపాధ్యాయులకు చాలా ఎంతో ఉపయోగకరమైన పథకమని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తపస్ పూర్వ అధ్యక్షులు గంగాధర్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు....

## విద్యార్థులతో విలేజ్ ర్యాలీ, ఫీల్డ్ ట్రిప్

**బాల్కొండ ఆర్ సి జూలై 9 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం లో జడ్పీహెచ్ఎస్ జగిర్యల్ పాఠశాల యందు వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో విలేజ్ ర్యాలీ మరియు ఫీల్డ్ ట్రిప్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులు ఎకో క్లబ్ ఇన్చార్జ్ రవీనా ,ఏడుకొండలు ,సరిత సమక్షంలో జాగిర్యల్ గ్రామంలో ఉన్న పంట పొలాలు నర్సరీని సందర్శించి నర్సరీ నుండి వివిధ రకాల పూల మొక్కలను తీసుకొచ్చి పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయులందరి సహకారంతో మొక్కలు నాటడం జరిగింది.







## ఇందిరా మహిళా శక్తి.. సంబరాలు

**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి** ఇందల్వాయి మండల కేంద్రంలోనితీర్మానపల్లి గ్రామ సంఘం లో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ఈరోజు ఘనంగా మహిళలు పాల్గొన్నారు అనంతరం %ఝ% కవిత మాట్లాడుతూ గ్రామ సంఘంల ద్వారా మీరు అనేకం మైన పరికరాలు గాని ఇతర ఏ పనిలోనైనా ముందుండి మహిళా శక్తిని చూపించాలని ఆమె అన్నారు అనంతరం సి ఏ రాధిక మాట్లాడుతూ ప్రతి మహిళ మీ వంతు కృషి చేయాలని మీరు తలపెట్టే ప్రతి పనిలో కూడా ఒక శక్తి ఉందని మర్చిపోవద్దని రాధిక అన్నారు ఆపేద వేగం పరజన వేగం రిజ్వానా బేగం అనిత లక్ష్మి కళావతి ప్రియాంక తదితరులు సీసీ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు పాల్గొన్నారు



## ఎల్వోసీ అందజేత

**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి** ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన మంగలి శ్రావణ్ ఆసుపత్రి అత్యవసర ఖర్చుల నిమిత్తం రూ.1 లక్ష ఇరువై వెయిలా ఎల్వోసీ చెక్కును రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి చేతుల మీదుగా మంగలి శ్రావణ్ కు అందజేయడం జరిగిందికాంగ్రెస్ పార్టీ అంటే పేదల ప్రభుత్వమని పార్టీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ గుర్తు చేశారు . ఆపదలో ఉన్న సమయంలో రూరల్ ఎమ్మెల్యే స్పందించి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఎల్వోసీని అందజేసినందుకు ఎమ్మెల్యే భూపతిరెడ్డికి, సీఎం రేవంత్రెడ్డికి మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, కృతజ్ఞతలు తెలిపారు.

## సిబ్బందికి అవగాహన

**కమ్మర్ పల్లి జులై 9,ప్రజా జ్యోతి** కమ్మర్ పల్లి మండలం లోనీ పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు ఏపీవో ఎంపీవో మండల సిబ్బంది లతో సమావేశం ఏర్పాటు చేసి ఇందిరా ఆవాస్ యోజన యాప్ లో కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను సర్వే చేయుటకు , వన మహోత్సవం సందర్భంగా ఫిట్టింగ్, ప్లాంటింగ్ వేగవంతంగా పూర్తి చేయుటకు, సీజనల్ వ్యాధులు అరికట్టుటకు మంగళవారము శుక్రవారం డ్రైడే పాటించుటకు, గ్రామాలలో పారిశుద్ధ్యన్ని మెరుగుపరుచుటకు దోమల నివారణకు ఫాగింగ్ దోమల మందు స్ప్రే చేయుటకు తగు చర్యలు గైకొనుటకు, త్రాగునీరు కలుషితం కాకుండా ఎక్కడైనా పైపులైన్లు లీకేజీ ఉన్నట్లయితే యుద్ధ ప్రాతిపదికన ఈ కేజీలు అరికట్టుటకు, ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా ముగ్గులు పోసుకున్నవారు బేస్మెంట్ పూర్తి చేయుటకు, ముగ్గులు పోసుకొని వారిని ముగ్గురు పోసుకొనుటకు ప్రోత్సహించుటకు, ఇందిరా సౌర జల గిరి వికాసం కింద గిరిజన లబ్ధిదారులను ఎంపిక చేయుటకు, పంచాయతీ కార్యదర్శులను ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించినట్టు ఎంపీడీఓ రాజా శ్రీనివాస్ తెలిపారు .



# సార్వత్రిక సమ్మె విజయవంతం



**కామారెడ్డి ప్రతినిధి జూలై 9. (ప్రజాజ్యోతి)** కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించి అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్ హాజరై మాట్లాడుతూ. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని దాన్లో భాగంగానే నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని అన్నారు. రానున్న రోజుల్లో కార్మికులను ఉద్యోగులను ప్రభుత్వానికి యాజమాన్యానికి బానిసలుగా మార్చేందుకు ఈ కోడ్ లను తెచ్చారని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు రోజువారి పని దినం 12 గంటలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని అదే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282 ను తీసుకువచ్చి రోజు పది గంటలు కార్మికులతో పని చేయించాలని చూస్తున్నారని పూర్తిగా కార్మికుల హక్కులు కాలరాయటమే అని అన్నారు. వెంటనే 8 గంటల పని దినాన్ని కార్మికులకు కొనసాగించాలని అదేవిధంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాంకింగ్ రైల్వేస్ ఎల్ఐసి లను కార్పొరేట్ శక్తులకు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్ కె చంద్రశేఖర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు, మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు రాజనర్సు, దీవెన, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాబాయ్, ఆశా వర్కర్స్ జిల్లా కార్యదర్శి రాజశ్రీ, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాల నర్సు,, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కిష్ట గౌడ్, బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్యం చంద్రమౌళి, మెడికల్ రిప్స్ నాయకులు రవీంద్రాచారి, ప్రేమ్ పెన్షనర్స్ అసోసియేషన్ విజయరామరాజు, రవీందర్ పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులను ప్రారంభించిన మాజీ మంత్రి

**బాల్కొండ ఆర్ సి జూలై 9 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కిసాన్ నగర్ గ్రామంలో 20 లక్షల తో నూతన గ్రామ పంచాయతీ భవనం ముప్కాల్ మండల కేంద్రంలో 20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన మెండోరా మండల సౌన్ పెట్ గ్రామంలో 20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన మేండోరా మండలం నెహ్రు నగర్ గ్రామంలో 20 లక్షల తో నూతన గ్రామ పంచాయతీ భవనం భీంగల్ మండలం పెద్దమ్మ కాడి తండా లో 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనం మోర్తాడ్ మండలం పాలెం గ్రామంలో 20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన భవనం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ పై పనులన్నీ గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మంజూరై పనులు పూర్తి చేయబడ్డాయి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ముందుచూపుతో %చీ=జు+ూ% పథకం ద్వారా ఎక్కడెక్కడ గ్రామ పంచాయతి భవనాలు లేవో అక్కడ మంజూరు చేయడం జరిగింది. కేసీఆర్ ప్రభుత్వ 10 సంవత్సరాల కాలంలో బాల్కొండ నియోజకవర్గంలో సుమారు 65 కి పైగా నూతన గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించడం జరిగింది. అవన్నీ కూడా ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నాయి ఎమ్మెల్యే అన్నారు. మండలానికి ఒక ప్రభుత్వ హాస్పిటల్ మాత్రమే ఉంటుంది.గ్రామాల్లో ఎవరికైనా ఆత్యవసర పరిస్థితుల్లో చికిత్స అవసరం అయితే మండల కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుంది కావున ఆనాడే కేసీఆర్ ముందు చూపుతో ఆలోచించి ప్రతి %ూచీవీ% సెంటర్ ఉన్న గ్రామంలో ఒక పల్లే దవాఖాన నిర్మించాలని అనుకున్నారు. దీనివల్ల ప్రజల ముంగిటి కె వైద్యం తీసుకొచ్చి గ్రామీణ ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో మరింత తొందరగా చికిత్స అందే పరిస్థితి ఎర్పడుతుంది అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో సుమారు 24 కు పైగా పల్లె దవాఖాన లు మంజూరు చేసి నిర్మించాము. ఈ రోజు ప్రారంభించిన 3 పల్లె దవాఖాన లో ఫర్నిచర్,మేటీరియల్, వైద్య సిబ్బంది తొందరగా వచ్చేలా ఏర్పాటు చేసి త్వరగా ప్రజలకు పల్లె దవాఖాన లను అందుబాటులోకి తేవాలని వైద్య అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు అవసరమైన ఉపయోగపడే మంచి పనులు ప్రారంభానికి ఆహ్వానించి అపూర్వ స్వాగతం పలికిన గ్రామ ప్రజలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. వనమహోత్సవం లో భాగంగా కిసాన్ నగర్,సౌన్ పేట్ గ్రామంలో మొక్కలు నాటిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల



**%దీ=ూ% పార్టీలో చేరికలు**

మెండోరా మండలం సౌన్ పెట్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నుండి తిరిగి %దీ=ూ% పార్టీలో చేరినారు.వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పార్టీలో చేరిన వారిలో ఉప సర్పంచ్ చిన్నోళ్ల రమేష్,మాజీ ఎంపిటిసి మాడుగుల నాగలక్ష్మి,తోపారం హన్మాండ్లు, రాకేష్, ముత్యం, సాగర్, మల్లేష్ , ప్రశాంత్,పులి గంగాధర్, రాజన్న,శ్రావణ్,మదన్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,మాజీ ఎంపిపి,జెడ్పిటిసి లు, మాజీ సర్పంచ్ లు ఎంపిటిసి లు,%ూౌజూ% చైర్మన్ లు %వీ=ూ, ఫ్రీణూ%, డిప్యూటీ %ణవీఱూ% రమేష్,వ్యవసాయా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జూదరులకు జైలుశిక్ష

**బోధన్ జూలై 09 (ప్రజాజ్యోతి).** బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ ప్రాంతంలో పేకాట ఆడుతున్న తొమ్మిది మంది జుదారులను బోధన్ పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. అనంతరం పట్టుబడ్డ తొమ్మిది మందిని జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు హాజరు పరచగా 9 మందికి ప్రతి ఒక్కరికి రెండు వేల రూపాయల జరిమానా తో పాటు ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు బోధన్ పట్టణ పోలీసులు తెలిపారు. పేకాట ఆడుతున్న వారు ఎంతటి వారైనా వారికి ఎవరైన సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# పకడ్బందీగా పారిశుధ్య పనులు

**కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి ప్రతినిధి జూలై 9. (ప్రజాజ్యోతి)** బుధవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులతో కలిసి జిల్లాలోని అన్ని డివిజన్ మరియు మండలాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేశారు.

వర్షాకాలం ప్రారంభమైనందున చిత్తడి వాతావరణంలో సూక్ష్మ క్రిములు వృద్ధి చెంది వ్యాధులను వ్యాపింప చేస్తాయని జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రైడే పాటించి ఇళ్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా హై రిస్క్ ప్రాంతాలైన మాచారెడ్డి, అన్నారం ప్రాంతాలలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. రెగ్యులర్గా ఫాగింగ్ చేయాలని, ఆయిల్ బాల్స్ వేయాలని, నీరు నిలువ ఉండకుండా గుంతలను పూడ్చాలని అన్నారు. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాలలో ఫీవర్ సర్వే చేయాలని ఆదేశించారు. అపరిశుభ్రమైన త్రాగునీరు వలన డయేరియా లాంటి కేసులో వస్తాయి కాబట్టి త్రాగునీటి ట్యాంకులను క్లోరిన్ తో శుభ్రం చేయాలన్నారు. దోమల వలన డేంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రభలుతాయి కాబట్టి దోమలు కుట్టకుండా దోమతెరలు వాడేలా ప్రజలకు సూచించాలన్నారు. అన్ని ఆస్పత్రుల్లో వర్షాకాలంలో సాధారణంగా ప్రభావం చూపే జ్వరం, దగ్గు, జలుబు తదితర వ్యాధులకు మందులతో పాటు అత్యవసర మందులు, పాము కాటు, కుక్కకాటు మందులను కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

వనమహోత్సవం కార్యక్రమం ద్వారా జిల్లాలో 29 లక్షల మొక్కలు నాటుటకు ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించిందని, వర్షాలు కూడా కురుస్తున్నందున ఆలస్యం చేయకుండా ఆయా శాఖల ద్వారా నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలను నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పది, పదిహేను రోజుల్లోగా పూర్తిస్థాయిలో మొక్కలు నాటు టకు చర్యలు తీసుకొని నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వర్షం నీటి సంరక్షణ కార్యక్రమాలను వేగవంతం చేయాలని, స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలను సకాలంలో అందించాలని అన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే పరిష్కరించడానికి వీలైన దరఖాస్తులు అన్నింటిని 20 తారీకు లోగా పరిష్కరించాలని అన్నారు. మిగతా వాటిని ఈ నెల చివరి వరకు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మరో ప్రధాన కార్యక్రమం ఇందిరమ్మ గృహాలు అని మంజూరు అయిన అన్ని ఇందిరమ్మ ఇండ్లు వెంటనే మార్కింగ్ చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, వివిధ నిర్మాణ దశలో ఉన్న ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి ఇసుక సమస్య రాకుండా చూడాలన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చూడాలని, నకిలీ మందులు, నకిలీ విత్తనాలు, కాల పరిమితి దాటిన మందులు అమ్మకుండా టాస్క్ ఫోర్స్ టీం ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేయాలని ఆదేశించారు. అధిక దిగుబడులతో రైతులకు లాభాలను ఆర్జించే పామాయిల్ తోటలను వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలాన్నారు.

అన్ని విద్యాసంస్థలలో, గురుకులాల్లో, వసతి గృహాలలో, అంగన్వాడి కేంద్రాలలో మెనూ ప్రకారం ఆహారం అందేలా పర్యవేక్షించాలని, విద్యార్థుల హాజరు తగ్గకుండా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీ శాఖ అధికారి నికిత, జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్, డిఆర్డిఓ సురేందర్, డిఎంహెచ్ఓ చంద్రశేఖర్, డిపిఓ మురళి, డిఏఓ తిరుమల ప్రసాద్, డిఇఓ రాజు, పిడి హౌసింగ్ తదితర అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

**పార్టీ నియోజకవర్గ యువజన అధ్యక్షుడు సర్దార్ నాయక్**




**ఎల్లారెడ్డి జూలై 9 (ప్రజా జ్యోతి)** యూత్ కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో పనిచేసి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సర్దార్ నాయక్ అన్నారు. బుధవారం ఎల్లారెడ్డి మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సర్దార్ నాయక్ అధ్యక్షతన ఎల్లారెడ్డి నియోజకవర్గ యువజన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కామారెడ్డి జిల్లా ఇంచార్జి సాయి బాబా, కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, భారత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ యువజన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను గుర్తులో పెట్టుకుని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే బాధ్యత యువజనపై ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్షా నాయకులు అర్ధరహిత ఆరోపణలను చేస్తున్నారని వాటిని తిప్పికొట్టే బాధ్యత యువజన కాంగ్రెస్ బుజస్కందాల పైన వేసుకుని పని చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ యువ వికాస పథకాన్ని, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత కరెంట్, ప్రజలకు సన్న బియ్యం, ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక ప్రభుత్వ పథకాలు అమలు చేసి పేద ప్రజలకు అండగా నిలుస్తుంది అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని పరానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జులు అబ్బు, అజీమ్ , జిల్లా ప్రధాన కార్యదర్శిలు అన్వేష్ రావు, యోగేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్, అన్ని మండలల అధ్యక్షులు అఖిల్,గణేష్ , రామకృష్ణ గౌడ్, బైరం శ్యాంబాబు ,శ్రీరామ్ గౌడ్, ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షులు మంచం సిద్దు, తదితర కాంగ్రెస్ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కుట్టుమిషన్ల పంపిణీ

**నిజామాబాదు ఆర్ సి ప్రజాజ్యోతి** జక్రాన్ పల్లి మండల్ బ్రాహ్మణపల్లి గ్రామంలో నిజామాబాద్ జిల్లా రూరల్ ఎమ్మెల్యేభూపతి రెడ్డి చేతుల మీదుగా మన బ్రహ్మం పెల్లి గ్రామానికి ఆరు కుట్టు మిసిన్లు పంపిణీ చేయడం జరిగింది ఒకటి సుంకరి వనిత 2 గోడ సునీత 3 పోతేరమ్మ 4 మాదరి జ్యోతి 5 దాముల సంగీత 6 పోతే సునంద కు పంపిణీ చేయడం జరిగింది ఇందులో జక్రాన్ పల్లి మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి వసంతరావు బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ పార్టీగ్రామ శాఖ అధ్యక్షుడు గోడ సాగర్ ఉట్నూరు గంగాధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది భూపతి రెడ్డి.



## వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

**-ఎస్సై భార్గవ్ గౌడ్**

**నాగిరెడ్డిపేట్,జులై9(ప్రజాజ్యోతి):** చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని నాగిరెడ్డిపేట్ ఎస్సై భార్గవ్ గౌడ్ అన్నారు.బుధవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గంజాయి,ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని,టోల్‌ఫ్రీ నెంబర్ 14500 లేదా సమీపంలో పోలీస్ వారికి తెలియజేయాలని ఎస్సై సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.




## మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఏఎస్‌పి చైతన్యరెడ్డి

**కామారెడ్డి ప్రతినిధి జూలై 9. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి పోలీస్ స్టేషన్ ను బుధవారం కామారెడ్డి ఏ ఎస్ పి చైతన్య రెడ్డి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.మాచారెడ్డి పోలీస్ స్టేషన్లోని ఆయా గ్రామాల చెందిన కేసులపై ఆరా తీశారు. పెండింగ్ పైల రికార్డులను తనిఖీ చేశారు. మాచారెడ్డి మండలంలో ఆయా గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ సిబ్బంది ప్రణాళికతో కాపాడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రామన్, ఎస్సై అనిల్ కుమార్, మరియు మండల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానకార్యదర్శిగా నాగభూషణం



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 09. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలం వాజిద్ నగర్ గ్రామానికి చెందిన బేగరి నాగభూషణం జుక్కల్ నియోజకవర్గ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉమ్మడి నిజామాబాద్ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కన్వీనర్ సూదం విట్టల్ జనరల్ షేక్ ఖాసీం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడైన డాక్టర్ చంటి ముదిరాజ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భం బేగరి నాగభూషణం మాట్లాడుతూ ఆర్టిఐ బాధ్యతలు అప్పగించినందుకు ముదిరాజ్ చంటికి మరియు కార్యవర్గ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఎమ్మెల్సీ కవిత నివాసంలో ఘనంగా సంపత్ గౌడ్ జన్మదినం

కామారెడ్డి ప్రతినిధి జూలై 9. (ప్రజాజ్యోతి) తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ ఎదురు గట్ల సంపత్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం హైదరాబాద్ లోని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సి కవిత నివాసం లో జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర కన్వీన సంపత్ గౌడ్ ని ఎమ్మెల్సీ కవిత ఘనంగా సన్మానించారు. ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీనా చారి. జాగృతి నాయకులు పాల్గొన్నారు.



## నూతన బస్సు ప్రారంభం

రామారెడ్డి జూలై 09 (ప్రజా జ్యోతి) గొల్లపల్లిలో ఆర్టీసీ బస్సు కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం గల గొల్లపల్లి గ్రామంలో మాడల్ స్కూల్ వెళ్లడానికి విద్యార్థుల కోసం నూతనంగా ప్రారంభించిన ఆర్టీసీ బస్సుకు బుధవారం పెద్ద ఎత్తున అలంకరణ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు బస్సు వద్దకు చేరుకొని పూజలు నిర్వహించారు. సదాశివనగర్ మండల కేంద్రానికి తమ పిల్లలు చదువుకోవడానికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారమని ఆర్టీసీ అధికారులు తమ విన్నపాన్ని మన్నించి బస్సులు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వారితో పాటు అధికారులతో మాట్లాడి బస్సును వేయించిన ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పీటీసి పడిగెల రాజేశ్వరరావు కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డి మల్లేష్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు కందిరి నరేష్, జై రాజేశ్వర్, జె సాయిలు, కె మహేష్ రెడ్డి, బీరయ్య, రామచంద్ర, సుమన్, జెపి మహేష్, గ్రామస్తులు పెద్దలు పాల్గొనడం జరిగింది.

# నిధులు కేటాయించండి



### మంత్రి కోమటిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మదన్ మోహన్

ఎల్లారెడ్డి జూలై- 9(ప్రజా జ్యోతి) నియోజకవర్గంలోని పెండింగ్ లో ఉన్న రోడ్లు,నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని తెలంగాణ సెక్రటేరియట్‌లో తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డితో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న, నూతన రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్యే మంత్రికి వినతిపత్రం ద్వారా కోరకు. ఎమ్మెల్యే అభ్యర్థనకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ రూ.250 కోట్ల నిధులను మంజూరు చేయడానికి అంగీకరించారు. అవసరమైన ఫైల్, రిపోర్టులను వెంటనే సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అంతేకాకుండా, తెలంగాణ ప్రభుత్వం కొత్తగా హ్యామ్ (హైబ్రిడ్ యన్యుటీ మోడల్)లో నిర్మించబోయే 12వేల కిలోమీటర్ల రోడ్ల అభివృద్ధి ప్రాజెక్టులో ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రోడ్లను చేర్చాలని, అలాగే కరీంనగర్,కామారెడ్డి, ఎల్లారెడ్డి (కేకేవై) రోడ్డును నేషనల్ హైవేగా గుర్తించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

**ఎమ్మెల్యే మంత్రికి కోరిన బ్రిడ్జి నిర్మాణ వివరాలు** గాంధారి -నిజాంసాగర్ రోడ్ వయా లింగంపల్లి, లింగంపేట గాంధారి రోడ్ వయా మోతే గుర్జాల్, ఎన్ హెచ్ 44 - గాంధారి వయా తిప్పారం, లింగంపేట - గాంధారి రోడ్ వయా మోతే, గుర్జాల్ ఎల్లారెడ్డి - గండివేట్ వయా వెల్లుట్ల,

కరీంనగర్ - కామారెడ్డి - ఎల్లారెడ్డి రోడ్
కరీంనగర్ - కామారెడ్డి - ఎల్లారెడ్డి రోడ్
ఎన్ హెచ్ 44 - తాడ్వాయి వయా టేక్రియాల్,
ఎన్ హెచ్ 44 - తాడ్వాయి వయా టేక్రియాల్,
లి లింగంపేట - పోల్కంపేట్ రోడ్

**(సింగిల్ నుంచి డబుల్ రోడ్):**

గాంధారి - నిజాంసాగర్ సింగిల్ రోడ్ నుండి డబుల్ రోడ్
తాడ్వాయి వయా టేక్రియాల్ సింగిల్ రోడ్ నుండి డబుల్ రోడ్,
మాల్తుమేద - గాంధారి వయా మెంగారం సింగిల్ రోడ్ నుండి డబుల్ రోడ్
ఎల్లారెడ్డి - గండివేట్ వయా వెల్లుట్ల సింగిల్ రోడ్ నుండి డబుల్ రోడ్
లింగంపేట - గాంధారి వయా నల్లమడుగు, రామలక్ష్మణ్ పల్లి సింగిల్ రోడ్ నుండి డబుల్ రోడ్

**హ్యామ్ మోడల్‌లో పరిగణించవలసిన రోడ్ల వివరాలు:**

లి కరీంనగర్ - కామారెడ్డి - ఎల్లారెడ్డి హైవే క్రింద అనుసంధానం చేయవలసిన రోడ్లు కృష్ణాజివాడి, తాడ్వాయి, ఎర్రపహడ్, లింగంపల్లి, లింగంపేట, మెంగారం, కొట్టాల్, లక్ష్మాపూర్, హాజీపూర్ తాండ, అడివి లింగాల్, ఎల్లారెడ్డి.
లి బాన్సువాడ - ఉప్పల్వాయి రోడ్.
లి కామారెడ్డి - తుంపల్లి రోడ్ వయా రామారెడ్డి.
లి ఎన్ హెచ్ 7 - బురురుగుపల్లి యా రాజంపేట అనుసంధానం చేయవలసిన రోడ్లు బస్వన్నపల్లి, అరగొండ, కొండాపూర్, ఎల్లారెడ్డి పల్లి, గుండారం, నడిమితండా, సిద్దాపూర్ వరకు పనులు చేపట్టాలని ఎమ్మెల్యే మంత్రి కోమటిరెడ్డికి వినతి పత్రం ద్వారా వివరాలను తెలియజేశారు.

## ఉద్యోగాల నియామకాల్లో జాప్యానికి నిరసన



రామారెడ్డి జూలై 9(ప్రజా జ్యోతి) ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎల్ఐసి ఆఫ్ ఇండియా కామారెడ్డి, బ్రాంచ్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు ,కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. భారతీయ జీవిత బీమా సంస్థలో పెరుగుతున్న పదవీ విరమణలకు అనుగుణంగా నూతన ఉద్యోగాలు కల్పించకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1996 బ్యాచ్ ద్వారా ఎంపిక కాబడి, గవర్నమెంట్ అడ్మినిస్ట్రేషన్ జాప్యం వలన 2012-2013లో జాయిన్ అయిన ఎంప్లాయిస్ కీ పెన్షన్ మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్సూరెన్స్ రంగంలో జీఎస్టిని పూర్తిగా రద్దు చేయాలని పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి విన్నపించిన నేటికీ ఆ కోరికను నెరవేర్చకుండా ప్రజలపై పన్ను భారాన్ని మోపుతున్న ఈ పాలకులను గద్దెనింపాలంటే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఐసీఈయూ కార్మికులకు మద్దతుగా సిఐటియు రాష్ట్ర, జిల్లా నాయకులు ,లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ ఫెడరేషన్ నాయకులు నారాయణరావు, పెన్షనర్ అసోసియేషన్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన

ఎల్లారెడ్డి జూలై 9(ప్రజా జ్యోతి): ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్న సందర్భంగా విద్యుత్ ఉద్యోగులు బుధవారం నిరసన కార్యక్రమాలను చేపట్టారు. ఎల్లారెడ్డి విద్యుత్ కార్యాలయంలో రాష్ట్ర విద్యుత్ ఐక్య కార్యాచరణ సమితి పిలుపుమేరకు మధ్యాహ్న సమయంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా విద్యుత్ సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా ప్రైవేట్ పరం చేస్తూ ఇప్పుడు విద్యుత్ సంస్థలను కూడా ప్రైవేటు వారికి అప్పజెప్పడానికి చూస్తోందన్నారు. మొదటగా బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో శీతాకాల సమావేశాలలో పార్లమెంటులో బిల్లు పెట్టే యోచన ఉందని ఈ బిల్లుకు వ్యతిరేకంగా పోరాడుతామని ఆన్నారు. విద్యుత్ ఉద్యోగులతో పాటు విద్యుత్ సబ్సిడీ పొందుతున్న బడుగు బలహీన వర్గాలు, రైతులు రాజకీయ నాయకులు కలిసి రావాలని కోరారు. ఈ కార్యకంలో విద్యుత్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం






**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 09** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జూకల్ మండల కేంద్రంలో మహాత్మ బసవేశ్వర చౌక్ నుండి డాక్టర్ అంబేద్కర్ చౌక్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడి, ఆశ,మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు, బిచ్కుంద మున్సిపల్ కార్మికులు,అసైన్డ్ పోడు రైతులు. అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో. సిఐటియు. జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గౌండ,అజయ్ కుమార్. పాల్గొని మాట్లాడినారు. అంబేద్కర్ విగ్రహం జుక్కల్ సిఐటియు. జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గౌండ మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ని తెచ్చింది. ఈ నాలుగు లేబర్ కోట్లు కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దుచేసి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ చెల్లిస్తూ కనీస వేతనం వివిధ రంగాల కార్మికులందరికీ 36వేల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా సురేష్ గౌండ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 12 గంటల పనిచేయాలని నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం చేసినట్లేనని విమర్శించారు.కార్మికులకి కనీస అవసరాలని కల్పించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల జీవితంలో చెలగాట మాడుతున్నాయని, అంగన్వాడి,ఆశ,మున్సిపల్, గ్రామపంచాయతీ,మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు. ఆర్ పి ల కు. ఉద్యోగ భద్రత కల్పించాలని స్వతంత్రం వచ్చి 77 ఏళ్లు గడిచిన నేటికీ పిఎఫ్. ఈఎస్ఐ. సౌకర్యం కల్పించకపోవడం కనీస వేతనాలు అమలు కాకపోవడం కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం. జీవో నెంబర్ 282. తీసుకొచ్చి కార్మికులకు 10 గంటలు పనిచేయాలని జీవో జారీ చేయడం కార్మిక వర్గ వ్యతిరేకంగా పనిచేస్తుందనడానికి నిదర్శనమని విమర్శించారు.ర్యాలీగా వెళ్లి జుక్కల్ తాసిల్దార్ కు. అన్ని రంగాల కార్మికులు తమ తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు. నాయకులు సురేష్ గౌండ,అజయ్ కుమార్, గోవింద్ ,వీరన్న, సాయిలు, రూప్ సింగ్ భూమయ్య, సాయిలు,సరస్వతి, నరసింహులు, శ్రీనివాస్ రావు,సిహెచ్. నాగనాథ్ ,బాలాజీ, వీరితో పాటు అంగన్వాడి. ఆశ. గ్రామపంచాయతీ. మున్సిపల్. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు. అసైన్డ్ పోడు రైతులు పాల్గొన్నారు.



## శారీ ఫంక్షన్... ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు హాజరు

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 09** పిట్లం మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి పంక్షన్ హల్ లో పిట్లం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిప్ప శివ కూతురు శారీ పంక్షన్ లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు పాల్గొన్ని చిన్నారి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చిప్పశివ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






## రోడ్డెక్కిన మధ్యాహ్న భోజన కార్మికులు

### సమస్యలు పరిష్కరించాలని వేడుకోలు

**నాగిరెడ్డిపేట జులై 9(ప్రజాజ్యోతి)** మధ్యాహ్న భోజన కార్మికులను ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరంచాలని నాగిరెడ్డిపేట మండలంలోని కార్మికులు డిమాండ్ చేసారు.బుధవారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన మధ్యాహ్న భోజన కార్మికులు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో సమ్మె చేస్తూ నిరసన వ్యక్తం చేసి,తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ శ్రీనివాసరావుకు అందజేశారు. అనంతరం బోధన్ హైదరాబాద్ రహదారిపై బైఠాయించి తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా ఏజెన్సీ నాయకుడు బాషు మాట్లాడుతూ మండలంలో 32 మధ్యాహ్న భోజనం పథకం ఏజెన్సీలు ఉన్నాయని,తమకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం 10 వేల రూపాయల వేతనం అమలు చేయాలని,స్లాబ్ రేటు 25 రూపాయలు ఇవ్వాలి లేదా నిత్యావసర వస్తువులు,గ్యాస్, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు.పని భద్రత కల్పించాలని ,గుర్తింపు కార్డు ఇవ్వాలి,కార్మికులకు 12 నెలల వేతనం ఇవ్వాలి,తమను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.